నమస్తే తెలంగాణ CLASSIFIED

JOBS

jobs Apply Now!

★సువర్ణ అవకాశం మార్కెటింగ్ చేయుటకు ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్టలో GMR బృందావనము పద్మశాలి భవనమునకు ఆనుకొని, Monthly Assured Income మరియు బ్యాంకు లోను సౌకర్యంతో, అన్ని వసతులు కలిగిన Flats కలవు. ఫోన్: 9533363163, 9010332222
NT-94284

శ్రీ సాయిరామ్ ఏజెన్సీస్

★సొనాలిక ఇంటర్‌నేషనల్ ట్రాక్టర్స్ లి॥ సిరిసిల్లలో పని చేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. వివరాలకు సంప్ర॥ సెల్: 9949552845.
NTK-322329

WANTED

★కొత్తగా స్థాపించిన మా కంపెనీ నందు పని చేయుటకు అభ్యర్థులు కావలెను. మీ అర్హతకు తగిన విధంగా సంపాదించుకునే అవకాశం, Work From Home కూడా అందుబాటులో ఉంది. పార్ట్‌టైమ్ 8000/-, ఫుల్ టైం 20,000/-. సంప్ర: 7981368664, 6305576464, 9989959366.
NTW-307550

ప్యూరి ఫైర్స్

★హోల్‌సేల్ రేటుకి వాటర్ ప్యూరిఫైర్స్ మీ ఇంటి వద్దకే వచ్చి (HOME) హోమ్ డెలివరీ చేయబడును. సంప్ర॥ సెల్: 7013604685.
NTK-00000

CHANGE OF NAME

★I, MATHANGI VENKATRAMANA, S/o. LINGAIAH, R/o. 6-3-286, Durgammagadda, Karimnagar, T.S have changed my name as MATHANGI VENKATA RAMANA, S/o. LINGAIAH
NT-315718

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194


# అభాగ్యులకు అండగా రామన్న

● మంత్రి చొరవతో క్షేమంగా ఇంటికి చేరిన గల్ఫ్ బాధితుడు ● బాలిక చికిత్స కోసం ₹2.5 లక్షల ఎల్‌వోసీ





వీర్నపల్లి: మోహన్‌ను పరామర్శిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు ఎల్లారెడ్డిపేట: నిమ్స్‌లో జానకి తల్లికి ఎల్‌వోసీని అందిస్తున్న భూక్యా గణేశ్

వీర్నపల్లి, జూలై 24: అనారోగ్యంతో గల్ఫ్‌లో బాధపడుతున్న వలస జీవికి మంత్రి కేటీఆర్ అండగా నిలిచి గొప్ప మనసును చాటుకున్నారు. కోమాల్లో ఉన్న వ్యక్తికి వైద్యం చేయించి సురక్షితంగా ఇంటికి చేర్చడంతో బాధితుడు, కుటుంబ సభ్యులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. రాజన్నసిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలంలోని భూక్యాతండా పరిధి రాశిగుట్ట తండాకు చెందిన రామావత్ మోహన్ రెండేండ్ల క్రితం ఉపాధి కోసం ధోహాఖత్తార్ దేశం వెళ్లాడు. రెండు నెలల కిందట మోహన్‌కు కడుపులో గడ్డలై విషంగా మారి తాను ఉంటున్న గదిలోనే అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. దీంతో అతడి కంపెనీ యజమాని చికిత్స కోసం స్థానిక దవాఖానలో చేర్పించి వదిలేశాడు. ఈ క్రమంలో దిక్కుతోచని స్థితిలో మోహన్ దవాఖానలో ఉండడం, వైద్య సిబ్బంది కూడా పట్టించుకోకపోవడంతో కొన్ని రోజులు కోమాలోనే ఉండిపోయాడు. దీంతో తోటి మిత్రులు కుటుంబ సభ్యులు, గ్రామస్తులకు సమాచారం అందించడంతో తండాకు చెందిన ఓ వ్యక్తి ట్విట్టర్ ద్వారా మంత్రి కేటీఆర్‌కు తెలిపారు. స్పందించిన అమాత్యుడు వెంటనే ఖతర్‌లోని ఎంబసీ అధికారులకు, బీఆర్‌ఎస్ ఎన్‌ఆర్‌ఐ ప్రతినిధి అబ్బగోని శ్రీధర్‌గౌడ్, ఖత్తర్ బీఆర్‌ఎస్ ఎన్‌ఆర్‌ఐ యూత్ ప్రెసిడెంట్ హఫీజ్‌కు సమాచారం అందించారు. ఎన్‌ఆర్‌ఐ ప్రతినిధులు యజమానితో మాట్లాడి ఇన్సూరెన్స్ క్లెయిమ్ చేయించడంతోపాటు పూర్తిస్థాయి వైద్యం అందించడంతో మోహన్ కోలుకున్నాడు. ఈ క్రమంలో సోమవారం ఉదయం బాధితుడు సురక్షితంగా శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకోన్నాడు. దీంతో జడ్పీటీసీ కళావతి సురేశ్‌నాయక్ వాహనం ఏర్పాటు చేసి స్వగ్రామం తరలించారు. గల్ఫ్ నుంచి ఇంటికి క్షేమంగా తెప్పించిన మంత్రికి కుటుంబీకులు కృతజ్ఞతలు చెప్పారు.

***బ్రెయిన్ ఎలర్జీ చికిత్స కోసం ₹2.5 లక్షల ఎల్‌వోసీ***

ఎల్లారెడ్డిపేట, జూలై 24: గుండారం గ్రామానికి చెందిన మూడావత్ జానకి కొన్ని రోజులుగా బ్రెయిన్ ఎలర్జీతో బాధపడుతూ ఉండగా సమాచారం తెలుసుకున్న మంత్రి కేటీఆర్ స్పందించి చికిత్స కోసం ₹2.5 లక్షల ఎల్‌వోసీని మంజూరు చేసి భరోసానిచ్చారు. వివరాల్లోకి వెళ్తే.. గుండారానికి చెందిన రమేశ్-మారోనికి కొడుకు భరత్, కూతురు జానకి ఉన్నారు. అయితే, రమేశ్ 13 ఏండ్ల క్రితం కరువుతో పంటలు లేక, ఆర్థిక ఇబ్బందులతో బతికే మార్గం లేదని ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ క్రమంలో ఇద్దరు పిల్లలను మారోని అనేక కష్టాలను ఎల్లదీస్తూ పోషించుకుంటున్నది. ఆరు నెలల నుంచి కూతురు జానకి పిట్స్‌తో బాధపడుతూ ఉంటే దవాఖానలో పరీక్షలు చేయించగా బ్రెయిన్ ఎలర్జీ ఉందని చికిత్స కోసం సుమారు ₹3లక్షలు ఖర్చవుతుందని వైద్యులు నిర్ధారించారు. దీంతో ఏమీ పాలుపోని పరిస్థితిలో స్థానిక సర్పంచ్ భూక్యా శంకర్‌నాయక్ దృష్టికి సమస్యను తీసుకెళ్లగా, ఆయన ఈ సమాచారాన్ని మంత్రి కేటీఆర్‌కు అందించారు. బాలికను గత వారం నిమ్స్ దవాఖానలో చేర్పించిన విషయం తెలుసుకుని స్పందించిన మంత్రి జానకి చికిత్స కోసం ₹2.5 లక్షల ఎల్‌వోసీ మంజూరు చేశారు. సదరు ఎల్‌వోసీని బీఆర్‌ఎస్ యువజన నేతలు భూక్యా గణేశ్ బాధిత కుటుంబానికి సోమవారం నిమ్స్ హాస్పిటల్‌లో అందించారు. తమను ఆదుకున్న మంత్రి కేటీఆర్‌కు మారోని కృతజ్ఞతలు తెలిపింది.

# మాయమాటలు నమ్మొద్దు



● గోసపెట్టిన ఆ పార్టీకి బుద్ధిచెప్పాలి
● ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి

▲ మాట్లాడుతున్న ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి

ఓదెల, జూలై 24: మాయమాటలతో వంచించాలని చూస్తున్న కాంగ్రెస్‌ను నమ్మవద్దని రైతులకు ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి పిలుపునిచ్చారు. నాడు రైతులను అరిగోస పెట్టిన ఆ పార్టీకి తగిన బద్ధి చెప్పాలని సూచించారు. సోమవారం పొత్కపల్లి రైతు వేదికలో పొత్కపల్లి, శానగొండ, జీలకుంట, రూపునారాయణపేట గ్రామాల రైతులతో పొత్కపల్లి రైతు వేదికలో రైతు సమావేశం నిర్వహించారు. ఉచిత విద్యుత్‌పై రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను ఖండిస్తూ తీర్మానం చేశారు. అనంతరం ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ, వ్యవసాయానికి 3 గంటల కరెంట్ చాలు అన్న రేవంత్‌రెడ్డి మాటలతో కాంగ్రెస్ నిజ స్వరూపం బయటపడిందని మండిపడ్డారు. ఆ పార్టీ ఏనాడూ రైతుల సంక్షేమాన్ని పట్టించుకోలేదని, ఇప్పుడు మళ్లీ రైతులపై కుట్రలు చేస్తున్నదని ధ్వజమెత్తారు. మళ్లీ వాళ్లకు అధికారం ఇస్తే చావులే శరణ్యమని ఆందోళన వ్యక్తం చేశారు. నాడు అరిగోస పెట్టిన కాంగ్రెసోళ్లు ఏ మోహం పెట్టుకుని మళ్లీ గ్రామాల్లోకి వచ్చి ఓట్లు అడుగుతారని ప్రశ్నించారు. సీఎం కేసీఆర్ వచ్చినంకనే రైతులకు మంచిరోజులు వచ్చాయని, 24గంటల కరంట్, రైతుబంధు, రైతుబీమా, ఎరువులు, విత్తనాలు అందించడంతోపాటు పంటల కొనుగోళ్లు చేస్తున్నారని కొనియాడారు. అన్ని వర్గాలకు మేలు చేస్తున్న బీఆర్‌ఎస్‌ను మరోసారి ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. ఇక్కడఏఎంసీ వైస్ చైర్మన్ ఐరెడ్డి వెంకటరెడ్డి, ఆర్బీఎస్ మండల అధ్యక్షుడు కావటి రాజు యాదవ్, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు, ఆళ్ల రాజిరెడ్డి, ప్యాక్స్ చైర్మన్ ఆళ్ల శ్రీనివాస్‌రెడ్డి, ఆర్బీఎస్ గ్రామాధ్యక్షుడు డాక్టర్ ఆళ్ల శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ జీల తిరుపతి, నాయకులు ఆకుల మహేందర్, గుంటి శ్రీనివాస్, పత్తి సమ్మిరెడ్డి, వంగ శ్రీనివాస్, గుండేటి మధుయాదవ్, దాసరి రాజన్న, రౌతు జలపతి, ఐరెడ్డి కిషన్‌రెడ్డి, సాహెద్‌ఖాన్, సురేశ్‌గౌడ్, శ్రీనివాస్, పోతర్ల శ్రీనివాస్, పరశురాం, ఆగయ్య, పద్మ, రమణారెడ్డి, రవీందర్ పాల్గొన్నారు.

# తెలంగాణ ఫ్యూచర్.. కేటీఆర్

● మంత్రి గంగుల కమలాకర్
● కరీంనగర్‌లో బర్త్‌డే వేడుకలకు హాజరు

కార్పొరేషన్, జూలై 24: వివిధ రంగాల్లో రాష్ట్రాన్ని దేశంలోనే ముందంజలో ఉంచి తెలంగాణ ఫ్యూచర్ నేతగా మంత్రి కేటీఆర్ నిలుస్తున్నారని రాష్ట్ర మంత్రి గంగుల కమలాకర్ కొనియాడారు. మంత్రి కేటీఆర్ పుట్టిన రోజు సందర్భంగా కరీంనగర్‌లోని తెలంగాణ చౌక్‌లో బీఆర్‌ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను కట్ చేశారు. అనంతరం స్వీట్లతోపాటు, పండ్లు, పూల మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కేటీఆర్ నాయకత్వంలో పని చేయడం గర్వకారణంగా ఉందన్నారు. ఆయన పుట్టినరోజును ఒక పండుగలా జరుపుకుంటున్నట్లు చెప్పారు. తెలంగాణలో ఓ గొప్ప నగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దిన ఘనత కేటీఆర్‌కే దక్కుతుందన్నారు. హైదరాబాద్ కీర్తిని ప్రపంచ వ్యాప్తంగా చాటిన వ్యక్తి అని స్పష్టం చేశారు. గతంలో హైదరాబాద్ ట్రాఫిక్ ఇబ్బందులుండేవని, ఇప్పుడు పెద్ద సంఖ్యలో ఫ్లైఓవర్లు నిర్మించి వాటిని పరిష్కరించారని చెప్పారు. సీఎం కేసీఆర్ ఆలోచనలను కేటీఆర్ అమలు చేస్తున్నారని తెలిపారు. బడుగు బలహీన వర్గాలు, యువతకు కోసం ఆయన నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. ఐటీ రంగాన్ని రాష్ట్రంలో కింది స్థాయి నగరాలకు తీసుకువచ్చి విస్తరించేందుకు కృషి చేస్తున్నారని చెప్పారు. ఈ వేడుకల్లో జడ్పీ చైర్‌పర్సన్ కనుమల్ల విజయ. నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ పొన్నం అనిల్‌కుమార్‌గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మధు, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు, మాజీ ఎమ్మెల్యే కోడూరి సత్యనారాయణగౌడ్ పాల్గొన్నారు.



రైతు సదస్సులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు

# ఓర్వలేకే అభాండాలు

● కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ధ్వజం

కోరుట్ల రూరల్, జూలై 24: అభివృద్ధిని ఓర్వలేకే ప్రతిపక్షాలు ప్రభుత్వంపై అభాండాలు వేస్తున్నాయని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు మండిపడ్డారు. సోమవారం అయిలాపూర్ రైతువేదికలో క్లస్టర్ పరిధిలోని ఆరు గ్రామాల రైతులతో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రైతు సంక్షేమం, అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ 24 గంటలు ఉచితంగా కరెంట్ ఇస్తే, కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి వ్యంగ్యంగా మాట్లాడుతున్నాడని ఆరోపించారు. 24గంటల కరెంట్ అందించే బీఆర్‌ఎస్ కావాలా ?, మూడు గంటలు కరెంట్ ఇచ్చే కాంగ్రెస్ కావాలో రైతులు ఆలోచించాలని సూచించారు.అంతకుముందు రైతు వేదిక ఆవరణలో ఎమ్మెల్యే మొక్కలు నాటారు. ఇక్కడ ఎంపీపీ తోట నారాయణ, రైతు సమన్వయసమితి జిల్లా అధ్యక్షుడు చీటి వెంకట్రావు, జిల్లా సర్పంచ్‌ల ఫోరం గౌరవాధ్యక్షుడు దారిశెట్టి రాజేష్, సహకార సంఘాల అధ్యక్షులు చింతకుంట సాయిరెడ్డి, గడ్డం ఆదిరెడ్డి, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షురాలు పిడుగు రాధ, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షురాలు అల్వాల లక్ష్మీ, మండల యూత్ అధ్యక్షుడు నత్తి రాజ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# హర్షాతిరేకాలు

● దివ్యాంగుల పింఛన్ పెంపు, మైనార్టీలకు ₹లక్ష ఆర్థిక సాయంపై సంబురాలు



ధర్మారం: ధర్మారంలో సీఎం కేసీఆర్, డిప్యూటీ సీఎం మహమూద్ అలీ, మంత్రి ఈశ్వర్ ఫ్లెక్సీకి పాలాభిషేకం చేస్తున్న నాయకులు



సారంగాపూర్: తుంగూర్ గ్రామంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న దివ్యాంగులు, నేతలు

ధర్మారం, జూలై4 : మైనార్టీలలో చేతి వృత్తులు, చిరు వ్యాపారుల ఆర్థికాభివృద్ధికి ₹లక్ష ఆర్థిక సాయం అందించేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంపై మైనార్టీలు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం ధర్మారంలో బీఆర్‌ఎస్ అనుబంధ మైనార్టీ సెల్ మండలాధ్యక్షుడు హఫీజ్ నేతృత్వంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం ఎదుట సీఎం కేసీఆర్, డిప్యూటీ సీఎం మహమూద్ అలీ, మంత్రి కొప్పుల ఈశ్వర్ ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. ఈ ఇక్కడ జడ్పీ, మండల కోఆప్షన్ సభ్యులు ఎండీ సలామొద్దీన్, ఎండీ రఫీ, ఏఎంసీ చైర్మన్ కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, ఆర్‌బీఎస్ జిల్లా సభ్యుడు పూస్కూరు రామారావు, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు రాచూరి శ్రీధర్, ఏఎంసీ డైరెక్టర్ ఎండీ బాబా, పాల్గొన్నారు.

సారంగాపూర్, జూలై 24 : పింఛన్ ₹4,016 పెంచుతూ జీవో జారీ చేయడంపై దివ్యాంగులు ఆనందంలో మనిగిపోయారు. సోమవారం బీర్‌పూర్ మండల తుంగూర్‌తోపాటు ఇబ్రహీంపట్నం మండల పరిషత్ ఆవరణలో సీఎం కేసీఆర్ ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. వర్షంలోనే తడుస్తూ సంబురాలు చేసుకున్నారు. ఇక్కడ బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి శీలం రమేశ్, గ్రామ యూత్ ప్రెసిడెం ట్ కొల్లూరి సుజన్, కార్యకర్తలు వడ్లూరి తిరుపతి, పూడూరి మొ గిలి, కొల్లూరి నరేశ్, రాజన్న, శ్రీనివాస్, రమేశ్ పాల్గొన్నారు.